# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు






సంపుటి : 01 | సంచిక : 161 | వరంగల్ | బుధవారం, 11 మార్చి 2026 | పేజీలు : 02







# మంత్రులతో ఝాన్సీరెడ్డి సమావేశం

**హైదరాబాద్, పాలకుర్తి వాణి :** రాష్ట్ర మంత్రులు కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, కొండ సురేఖ టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సిరాజేందర్ రెడ్డి మర్యాదపూర్వకంగా హైదరాబాదులో కలిశారు. రాష్ట్ర అభివృద్ధి కార్యక్రమాలు, నియోజకవర్గానికి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. పాలకుర్తి నియోజకవర్గంలో శ్రీనిధి అవకతవకలపై విచారణ జరిపించాలని మంత్రి సీతక్కకు వినతి పత్రం అందజేశారు. సమగ్ర విచారణ జరిపించి, బాధితులకు న్యాయం చేయాలని కోరారు. మంత్రివర్యులకు వినతి పత్రం సమర్పించారు. శ్రీనిధి వ్యవహారంలో జరిగిన అక్రమాల వల్ల నష్టపోయిన బాధితులకు త్వరితగతిన న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. ఈ అంశంపై ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని సీతక్క ఆశాభావం వ్యక్తం చేశారు.




# ప్రజా పాలన– ప్రగతి ప్రణాళికలో ప్రజాప్రతినిధుల భాగస్వామ్యం

**రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు**

**జనగామ, పాలకుర్తి వాణి:** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమానికి సంబంధించి ఈ నెల 12న స్థానిక సంస్థల, ఇతర ప్రజాప్రతినిధులతో నిర్వహించు శిక్షణ కార్యక్రమంపై మంగళవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు సంబంధిత ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఆయన మాట్లాడుతూ.. నూతనంగా ఎన్నికైన సర్పంచులు, కౌన్సిలర్లకు పాలనపై పూర్తి స్థాయిలో అవగాహన కలిగేందుకు 99 రోజుల ఈ కార్యక్రమం దోహదపడుతుందన్నారు. 12న ప్రజాప్రతినిధులకు నిర్వహించు శిక్షణ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలన్నారు. వీసీ అనంతరం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా వివిధ శాఖల అధికారులతో రివ్యూ చేసారు. కలెక్టర్ మాట్లాడుతూ.. ఈనెల 12న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం పై ప్రజాప్రతినిధులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ వీసీలో అదనపు కలెక్టర్ బెన్ షాలోమ్, DRDO వసంత, DMHO మల్లికార్జున్ రావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.


WANTED
విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745



# ‘శ్రీ శారదా స్వరలహరి’ ఆవిర్భావం




**జనగామ, పాలకుర్తి వాణి :** జనగామ కవులు, కళాకారులకు పెట్టింది పేరు. అలాంటి పేరున్న ఈ ప్రాంతంలో సంగీత ప్రియుల కోసం ‘శ్రీ శారదా స్వరలహరి’ పేరుతో ఓ కొత్త వేదిక ఆవిర్భవించింది. ఆదివారం పట్టణంలోని గౌతమి మోడల్ స్కూల్ ఆవరణలో ఈ సంస్థ ఆవిర్భావోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ ఆవిర్భావ సభకు సంస్థ కన్వీనర్ ఎస్.విష్ణుచరణ్ నేతృత్వం వహించగా ప్రముఖ కవి, రచయిత చింతపట్ల సుదర్శన్ ముఖ్య అతిథిగా.. నెల్లుట్ల ఫౌండేషన్ వ్యవస్థాపకులు నెల్లుట్ల రవీందర్ రావు విశిష్ట అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చింతపట్ల సుదర్శన్ మాట్లాడుతూ పాట పుట్టుక, దాని ప్రయాణం.. పాట చేసే మేలును సంగీత ప్రియులకు క్లుప్తంగా వివరించారు. యువ, ఔత్సాహిక గాయకులను ప్రోత్సహించడం, శిక్షణ ఇవ్వడంతో పాటు రిటైర్ అయి శేష జీవితం గడిపే సంగీత ప్రియులను ఒక్క తాటిపైకి తెచ్చి ప్రస్తుత ఒత్తిడి జీవితం నుంచి విముక్తి కల్పించడమే లక్ష్యంగా ఈ ‘శ్రీ శారదా స్వరలహరి’ ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గాయకులు ఎస్బీఐ మేనేజర్ దుర్గాప్రసాద్, మాతో సురేందర్ రెడ్డి, డి.అరవింద్రాచారి, ఎస్.వి.ఎస్ గిరి, పి.అనిల్ బాబు, కొండ శ్రీనివాస్, శ్రీశైలం, రాజ్కుమార్, ఎం.ఎస్ రెడ్డి, భగవాన్ రెడ్డి, రమేశ్‌తో పాటు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కాగా కార్యక్రమానికి ముందు గౌతమ్ మోడల్ స్కూల్ విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. అలాగే జనగామ సోషల్ వెల్ఫేర్ ఆర్ట్ టీచర్ వేణుమాధవ్ ‘వేణు’ గానం, నెల్లుట్లకు చెందిన ఎబొనైజర్, కెజియా ఆలపించిన మృదంగ గానం ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

# డీసీపీ ఆధ్వర్యంలో విద్యార్థులు ప్రదర్శన




**పాలకుర్తి టౌన్, పాలకుర్తి వాణి:** పాలకుర్తి మండల కేంద్రంలో 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈగల్ టీం ఆధ్వర్యంలో ప్రదర్శన నిర్వహించారు. పిల్లల భద్రత డ్రగ్స్ అడ్డుకట్ట నినాదంతో అవగాహన ర్యాలీ చేపట్టిన జనగామ డిసిపి రాజమహేంద్ర నాయక్ అధ్యక్షతన విద్యార్థులు, పాలకుర్తి పోలీసులు నడక చేపట్టారు. జై జానకిరామ్ రెడ్డి, ఎస్సై పవన్ కుమార్ పాల్గొన్నారు.

# 29 రోజుల సమ్మెకాల వేత నాన్ని చెల్లించాలి



**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** సముగ్ర శిక్ష ఉద్యోగులకు పేస్కేలు వేతనాలు చెల్లింపడంతో పాటుగా గత సంవత్సరంలో చేపట్టిన 29 రోజుల సమ్మెకాల వేతనాన్ని వెంటనే చెల్లించాలని DTF పాలకుర్తి మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చిదురాలశ్రీనివాసు, దేవగిరి సూర్యప్రకాష్ లు సంయుక్తంగా ప్రభుత్వాన్ని డిమాండు చేసారు. మంగళ వారం వారు మండల కమిటి సమావేశంలో మాట్లాడుతూ ఎన్నో ఏళ్ళుగా చాలిచాలని వేతనాలతో సమగ్రశిక్ష ఉద్యోగులు రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా పనిచేస్తూ అందరి మన్ననలు పొందుతూ ప్రభుత్వ విధివిధానాలు అమలు పర్చడంలో MEO, మరియు ఉపాధ్యాయులకు చేదోడో, వాదోడుగా ఉంటూ తమ జాబ్ చార్టును సమర్ధవంతంగా నిర్వర్తిస్తున్నారు. వారికి ముఖ్యమంత్రి గారు TPCC అధ్యక్షులుగా ఉన్నప్పుడు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని DTF పాలకుర్తి మండల శాఖ డిమాండు చేస్తుంది.

# కుక్కల దాడిలో గొర్రె, మేక పిల్లల మృతి

**పాలకుర్తి, పాలకుర్తి వాణి:** జనగామ జిల్లా పాలకుర్తి మండలంలో కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. మంగళవారం గూడూరు గ్రామంలో కుంట మల్లేష్, అశోక్, దేవయ్య, ఐలయ్య రైతులకు చెందిన గొర్రెల మందలపై కుక్కల గుంపు దాడి చేశాయి. 14 గొర్రెలు కుక్కకాటుతో మృతి చెందాయని రైతులు వాపోతున్నారు. కుక్కల బెడద నుంచి మూగజీవాలను కాపాడాలని వారు కోరుతున్నారు. పరిహారం చెల్లించి ఆదుకోవాలని వేడుకుంటున్నారు.



# రిజర్వాయర్ నుంచి నీటి విడుదల

**రఘునాథపల్లి, పాలకుర్తి వాణి :** రఘునాథపల్లి మండల రైతుల సంక్షేమం కోసం నర్మెట మండలం బొమ్మకూరు రిజర్వాయర్ నుండి మంగళవారం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీశ్ చందర్ రెడ్డి నీటిని విడుదల చేశారు. స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆదేశాల మేరకు వారు నీటిని విడుదల చేసినట్లు తెలిపారు. పలు వాగుల ద్వారా మండలంలోని చెరువులను నింపేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. వరి పంటలు ఎండిపోకుండా ఉండేందుకు కడియం శ్రీహరి కృషిస్తునట్లు వారు తెలిపారు.




# ఆర్థోపెడిక్ సమస్యలతో బాధపడే వారికి మెరుగైన వైద్యం అందిస్తాం

**డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి**

**జనగామ, మన చౌరాస్తా :** హైదరాబాద్ సోమాజిగూడలోని యశోద హాస్పిటల్ కన్సల్టెంట్ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ మేడగం శ్రీనివాసరెడ్డి జనగామ వాసులకు అందుబాటులో ప్రతి నెల రెండవ, నాలుగవ మంగళవారం ఎస్ఎస్‌కే హాస్పిటల్ అందుబాటులో ఉంటారని తెలిపారు. ఈ మేరకు మంగళవారం జనగామలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా డాక్టర్ మేడగం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ తాను ప్రధానంగా భుజం, తొంటి, మోకాలు సంబంధించిన సమస్యలతో బాధపడే వారికి ఆయన చికిత్స అందించనున్నట్టు చెప్పారు. భుజం, మోకాలు, తొంటికి సంబంధించిన అత్యాధునిక ఆర్థోపెడిక్ శస్త్రచికిత్సలు సౌత్ కొరియా ఇటలీ, దుబాయిలో శిక్షణ పొందినట్టు తెలిపారు. “కార్పొరేట్ ఆసుపత్రి అనగానే సామాన్యులు ఖర్చుకు భయపడే పరిస్థితి ఉంది. కానీ యశోద హాస్పిటల్స్ ఆ భయాన్ని పోగొట్టేలా అడుగులు వేస్తోంది. స్థానిక ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని, ఇతర ఆసుపత్రుల కంటే అతి తక్కువ ఖర్చుతోనే అత్యాధునిక వైద్య సేవలు అందించడమే మా ప్రథమ ప్రాధాన్యత..” అని డాక్టర్ శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. ఇప్పటికే జనగామ ప్రాంతానికి చెందిన పలువురికి యశోద హాస్పిటల్ లో విజయవంతంగా శస్త్రచికిత్సలు నిర్వహించినట్లు ఆయన ఈ సందర్భంగా వివరించారు. ఎముకలు, కీళ్ల సమస్యలతో బాధపడే జనగామ మరియు పరిసర ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వారితో పాటు SSK ఆసుపత్రి డైరెక్టర్ డాక్టర్ కృష్ణ , హైదరాబాద్ యశోద హాస్పిటల్ మార్కెటింగ్ మేనేజర్ ఉమేష్ కార్యనిర్వాహకుడు, సతీష్ హాస్పటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# ఎలక్ట్రిసిటీ అమెండ్మెంట్ బిల్ పై నిరసన

**హనుమకొండ, పాలకుర్తి వాణి:** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎలక్ట్రిసిటీ అమెండ్మెంట్ బిల్ 2025 కు వ్యతిరేకంగా విద్యుత్ భవన్ నక్కలగుట్టలో పెద్దఎత్తున నిరసన కార్యక్రమం నిర్వహించారు. బిల్లుకు వ్యతిరేకంగా ఉద్యోగులు సంఘాల నేతలు నినాదాలు చేశారు. 1104 కంపెనీ జనరల్ సెక్రెటరీ రమణ, 327 కంపెనీ ప్రెసిడెంట్ పాకాల మహేందర్, BC అసోసియేషన్ నాయకులు నీలారపు రాజేందర్, ST అసోసియేషన్ కంపెనీ సెక్రటరీ అజ్మీర శ్రీరామ్ నాయక్, తారాచంద్ , లక్ష్మణ్ నాయక్, SC ST అసోసియేషన్ కంపెనీ జనరల్ సెక్రెటరీ కుమారస్వామి, విద్యుత్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ పరీక్ష నిర్వహణ కలెక్టర్ పరిశీలన

**జనగామ, పాలకుర్తి వాణి:** ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల నిర్వహణను మంగళవారం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆకస్మికంగా పరిశీలించారు. ధర్మకంచలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కొనసాగుతున్న పరీక్ష నిర్వహణను కలెక్టర్ పరిశీలించారు.



Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341